www.velthuru.com    RNI TEL TEL/ 2019 / 78609    సోమవారం

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

తెలుగు దిన పత్రిక

రంగారెడ్డి। 02, డిసెంబర్ 2024

సంపుటి: 6  సంచిక: 183,  పేజీలు: 12,  వెల: రూ.5/-



## ముఖ్యమంత్రిని కలిసిన బుర్రా వెంకటేశం

- రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ చైర్మన్ గా ఎంపిక

(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, డిసెంబర్ 1:** తెలంగాణ రాష్ట్ర విద్యా శాఖ ముఖ్య కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్న బుర్రా వెంకటేశం ఆదివారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. కాగా ఆయన తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్‌గా నియమితులైన విషయం తెలిసిందే, ఇదే క్రమంలో బుర్రా వెంకటేశం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ గతంలో తాను నిర్వహించిన పదవి బాధ్యతలు ఆవిధంగా నిర్వహించారో అదే విధంగా నూతనంగా ఎన్నికైన తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ఛైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించాలని సీఎం వెంకటేశంకు సూచించారు. ఈ కార్య క్రమంలో సిఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి కూడా ఉన్నారు.

### దేశాన్ని ప్రభావితం చేసిన నారాయణ గురు స్ఫూర్తితో

## ముందుకు సాగుదాం: ఉప ముఖ్యమంత్రి భట్టి



**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, డిసెంబర్ 1:** కేరళ రాష్ట్రం కొల్లం లోని నారాయణ గురు ఓపెన్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నారాయణ గురు ఇంటర్నేషనల్ లిటరసీ, కల్చరల్ ఫెస్టివల్ లో నిర్వాహకుల ఆహ్వానం మేరకు సెమినార్ లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు పాల్గొన్నారు. మానవజాతికి ఒకే కులం, ఒకే మతం, ఒకే దేవుడు అదే మానవత్వం, సమానత్వమని సందేశం ఇచ్చి.కేరళ తో పాటు యావత్ భారతదేశాన్ని ప్రభావితం చేసిన శ్రీ నారాయణ గురు స్ఫూర్తి తో ముందుకు సాగుతున్నామని భట్టి విక్రమార్క తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర కుటుంబ సర్వే, ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మాణం వంటి కార్యక్రమాలు చేపడుతున్నామని ఈ సందర్భంగా భట్టి విక్రమార్క అన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణ గురు ఓపెన్ యూనివర్సిటీ ప్రొఫెసర్స్. నారాయణ గురు ఇంటర్నేషన్ లిటరసీ, కల్చరల్ ఫెస్టివల్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



## బంగ్లాదేశ్ హిందువులపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండిస్తున్నాము.

### - ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్

**ఆదిలాబాద్ వెలుతురు డిసెంబర్ 01:** బంగ్లాదేశ్ హిందువులపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ పేర్కొన్నారు. హిందువులు ఎప్పుడు కూడా అందరు బాగుండాలని కోరుకుంటారని అన్నారు. ఇస్కాన్ సంస్థ కుల మతాల కతీతంగా పనిచేస్తాయని అన్నారు. బంగ్లాదేశ్ ఇస్కాన్ ఆలయాలపై హిందువులపై జరుగుతున్న దాడులను ప్రపంచం మొత్తం ఖండిస్తుందన్నారు. ఆదివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. హిందువులపై జరుగుతున్న దాడులను ప్రతి ఒక్కరు ఖండించవలసిన అవసరం ఉందన్నారు. బంగ్లాదేశ్లో హిందువులపై జరుగుతున్న దాడులం ఖండిస్తూ ఈనెల 4న విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌక్ లో చేపట్టే నిరసన కార్యక్రమాన్ని హిందూ బంధువులందరూ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు, బంగ్లాదేశ్ హిందువులకు తాము అండగా ఉన్నామని భరోసా కల్పిద్దామన్నారు కార్యక్రమంలో నాయకులు వేణుగోపాల్. నగేష్ .ఆకుల ప్రవీణ్ .కృష్ణ యాదవ్. జోగు రవి. దినేష్ మాటోలియ. విజయ్.రాజన్న. సోమా రవి. దయాకర్. అర్జున్. తదితరులు ఉన్నారు.

# సంక్రాంతి తర్వాత రైతు భరోసా

### ఈ అసెంబ్లీ సమావేశాల్లో రైతు భరోసా విధి విధానాలు: సీఎం రేవంత్



**వెలుతురు. హైదరాబాద్ బ్యూరో, డిసెంబర్ 1:** రైతు భరోసాను కొనసాగిస్తామని ,, సంక్రాంతి తర్వాత రైతు భరోసా పైసలు వారి ఖాతాలలో వేస్తామని తెలిపారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. నేడు ఆయన మీడియాతో మాట్లాడుతూ,ఇప్పటికే రైతు భరోసాపై కేబినెట్ సబ్ కమిటీ వేశామని చెప్పారు. అసెంబ్లీలో చర్చించి విధివిధానాలు ఖరారు చేస్తామన్నారు..

వరికి రూ.500 బోనస్ కొనసాగుతుందని స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో సన్నబియ్యంతోనే భోజనం వడ్డించేలా ఆదేశాలు ఇచ్చామని అన్నారు. కేసీఆర్ హయాంలో తెలంగాణను అప్పులమయంగా చేశారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు.

ఈ ఏడాది కాలంలోనే 20వేల కోట్ల రుణమాఫీ చేశామని.. ఇది దేశంలోనే ఒక రికార్డు అని చెప్పారు. అసెంబ్లీలో విధి విధానాల పై చర్చించి సంక్రాంతి తర్వాత రైతు భరోసా ఇస్తామన్నారు. సన్నాలకు రూ. 500బోనస్ కొనసాగుతుందని స్పష్టం చేశారు.

బీఆర్ఎస్, బీజేపీ రూపంలో వచ్చే మారీచులను రైతులు నమ్మొద్దని అన్నారు. బీపీటీ, హెచ్ఎంటీ, తెలంగాణ సోనా వేయాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. తమ ప్రభుత్వం రైతుల కోసం పని చేస్తుందన్నారు.

కేంద్రమంత్రి కిషన్ రెడ్డి గుజరాత్ గులామని విమర్శించారు. ఆయనకు తెలంగాణ గురించి మాట్లాడే అర్హత లేదని మండిపడ్డారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన హామీలపై చర్చిద్దాం రావాలని సీఎం సవాల్ విసిరారు.

**తెలంగాణను అప్పుల్లో ముంచారు**

రాష్ట్రంపై రూ. 7లక్షల కోట్లు అప్పు చేశారని ధ్వజమెత్తారు. ప్రతినెలా రూ. 6500 కోట్లు వడ్డీకే కట్టాల్సి వస్తోందని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎలాదిగజారిందో ప్రజలు అర్థం చేసుకోవాలని అన్నారు. కేసీఆర్ హయాంలో అప్పుల గురించి గతంలో ఎవరూ బయటపెట్టలేదని చెప్పారు.

ప్రజా సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఉద్ఘాటించారు. ప్రతిపక్షాల మాటలను నమ్మొదని అన్నారు. ఇచ్చిన గ్యారెంటీలను అధైర్యపడకుండా అమలు చేస్తామని అన్నారు. రైతులను రాజు చేయాలన్న లక్ష్యంతో తమ ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు.2023 వానాకాలంలో రైతు బంధును కేసీఆర్ ప్రభుత్వం ఎందుకు వేయలేదని ప్రశ్నించారు. రైతులు సన్న వడ్లు పండించాలని విజ్ఞప్తి చేశారు. రేషన్ కార్డులపై సన్న బియ్యం ఇచ్చి తీరుతామని స్పష్టం చేశారు.తాము అధికారంలోకి రాగానే రూ. రూ. 7625 కోట్లు రైతుబంధు నిధులు ఇచ్చామని సీఎం రేవంత్‌రెడ్డి గుర్తుచేశారు.

రైతు భరోసాను కొనసాగిస్తాం..”రైతును రాజును చేయాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నాం. కేసీఆర్ ప్రభుత్వం ఈ విషయాలను ఎప్పుడూ బయటపెట్టలేదు. అధికారంలోకి రాగానే అన్ని అంశాలపై శ్వేతపత్రాలు విడుదల చేశాం. రైతుల కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టాం. రైతులకు తొలి ప్రాధాన్యం ఇస్తుంది కాంగ్రెస్ ఒక్కటే. నెహ్రూ నుంచి వైఎస్సార్ దాకా రైతులే మా ఎజెండా. కేసీఆర్ బకాయి పెట్టిన రైతుబంధును మేం చెల్లించాం. అధికారంలోకి రాగానే రూ.7,625కోట్ల రైతుబంధు నిధులు చెల్లించాం. ఆగస్టు 15నాటికి 22.22లక్షల మంది రైతులకు రుణమాఫీ చేశాం. ఆగస్టు 15నాటికి రైతుల ఖాతాల్లో రూ.18వేల కోట్లు జమచేశాం. నిన్న 3.14లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ2,747కోట్లు వేశాం. ఇప్పటివరకు 25.35 లక్షలమంది రైతుల ఖాతాల్లో.. రూ.21వేల కోట్లు జమ చేశాం. రుణమాఫీ విషయంలో బీఆర్ఎస్ రైతులను మోసం చేసింది. రైతు భరోసాను కొనసాగిస్తాం. సంక్రాంతి తర్వాత రైతు భరోసా డబ్బులు వేస్తాం.అని చెప్పారు రేవంత్..

## మినిస్టర్స్ క్వార్టర్స్‌లో జరిగిన నగర కాంగ్రెస్ పార్టీ సమావేశం

- పాల్గొన్న హైదరాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్
- నగర మేయర్,ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు మరియు కార్పొరేషన్ల చైర్మన్లు

(రాపర్తి భాస్కర్ గౌడ్)




**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, డిసెంబర్ 1:** హైదరాబాద్ మినిస్టర్ క్వార్టర్స్ లో హైదరాబాద్ ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన ఆదివారం జీహెచ్ఎంసీ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్,ఏఐసీసీ ఇంచార్జ్ దీపాదాస్ మున్షి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి , మేయర్ గద్వాల విజయ లక్ష్మి, డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి , రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్,ఎమ్మెల్యేలు దానం నాగేందర్,

మిగతా..2లో

## లక్ష మందితో డిసెంబర్ 4న పెద్దపల్లిలో బహిరంగ సభ...

### ప్రైవేట్ రంగంలో వేలకోట్ల పెట్టుబడులు - యువత ఉపాధి కల్పించేలా కృషి

### ముఖ్యమంత్రి సభా స్థలిని పరిశీలించి ఏర్పాట్లపై పత్రికా సమావేశం నిర్వహించిన మంత్రి ఉత్తమ్



**పెద్దపల్లి, వెలుతురు, డిసెంబర్ -01:** డిసెంబర్ 4న పెద్దపల్లి జిల్లా కేంద్రంలో రంగంపల్లి సబ్ స్టేషన్ వద్ద లక్ష మందితో యువ శక్తి బహిరంగ సభ కార్యక్రమం ప్రభుత్వం నిర్వహిస్తుందని, ఇందులో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొంటారని రాష్ట్ర నీటిపారుదల ,పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఆదివారం పెద్దపల్లి మండలం రంగంపల్లి సబ్‌స్టేషన్ వద్ద ముఖ్యమంత్రి సభాస్థలి ప్రాంగణాన్ని రాష్ట్ర నీటిపారుదల ,పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి , ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు, బిసి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రోటోకాల్ ప్రజా సంబంధాల ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్ తో కలిసి పరిశీలించి చేయాల్సిన ఏర్పాట్ల పై అధికారులకు పలు సూచనలు చేశారు.

అనంతరం పాత్రికేయులతో మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ, 2023 ఎన్నికలలో తెలంగాణ ప్రజలు చారిత్రాత్మకమైన తీర్పు ఇచ్చారని, డిసెంబర్ 7న ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగిందని, గత సంవత్సర కాలంలో తెలంగాణ రైతులు ఎస్సీలు ఎస్టీలు, అణగారిన వర్గాలు, మహిళల మేలు కొరకు ప్రభుత్వం పని చేసిందని అన్నారు. యువతకు ఉపాధి వేగవంతంగా కల్పించాలని ఉద్దేశంతో ప్రభుత్వం 10 నెలల కాలంలో 50 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామని అన్నారు.

డిసెంబర్ 4న పెద్దపల్లి వేదికగా యువశక్తి కార్యక్రమం పేరుతో బహిరంగ సభ నిర్వహించి గ్రూప్ 4 అభ్యర్థులు, ఇతర పరీక్షలలో ఎంపికైె ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేస్తామని అన్నారు. ప్రభుత్వంలో పోలీసులు టీచర్లు ఇంజనీర్ గ్రూప్ 1, గ్రూప్ 4 వదలవు అన్ని విభాగాలలో ఉన్న ఖాళీలను భర్తీ చేస్తున్నామని, అదే కాకుండా ప్రైవేట్ సంస్థలో యువత ఉపాధి పొందేలా అవసరమైన నైపుణ్య శిక్షణ అందించేందుకు స్కిల్ యూనివర్సిటీ, టాస్క్ సెంటర్ వంటివి ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.

రాష్ట్ర ముఖ్య మంత్రి, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రానికి వేల కోట్ల పెట్టుబడులు వస్తున్నాయని, వీటి ద్వారా ఏర్పాటయ్యే ఐటి, ఫార్మా, మొదలగు రంగాలలో వచ్చే పరిశ్రమలో స్థానిక యువతకు ఉపాధి అందించేలా చర్యలు చేపట్టామని అన్నారు.

ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా బస్సు ప్రయాణం చేస్తున్నారని, రాజీవ్ ఆరోగ్య శ్రీ పరిధి 10 లక్షలకు పెంపు, గృహజ్యోతి కింద 24 యూనిట్లో ఉచిత విద్యుత్తు, సన్న రకం ధాన్యానికి 500 రూపాయల బోనస్ వంటి పథకాలు అమలు చేశామని అన్నారు. స్వాతంత్రం వచ్చిన తరువాత దేశంలోని ఏ ఇతర రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా 153 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం మన రైతులు పండించారని మంత్రి తెలిపారు.

ప్రభుత్వం సన్న రకం ధాన్యానికి బోనస్ ప్రకటించడంతో ప్రైవేట్‌లో అధిక ధరకు సన్న రకాల అమ్ముడు పోతున్నాయని అన్నారు. 40 లక్షల మంది రైతులకు దాదాపు 35 నుంచి 40 వేల కోట్ల ఆదాయం రానుందని అన్నారు. రైతు రుణమాఫీ కింద 4 విడత లలో 24 లక్షల మంది రైతులకు 22 వేలకోట్ల రుణమాఫీ చేశామని అన్నారు. రైతు బీమా పథకం కొనసాగిస్తున్నామని, పంటల బీమా పథకాన్ని సైతం ప్రారంభించేందుకు చర్యలు చేపట్టామని అన్నారు.

ప్రజా సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రభుత్వం విజయవంతంగా అమలు చేస్తున్నందున డిసెంబర్ 4న జరిగే సీఎం సభకు పెద్ద ఎత్తున ప్రజలు వచ్చి విజయవంతం చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, నిన్న ప్రభుత్వం 2740 కోట్లు విడుదల చేసి మరో మూడు లక్షల రైతులకు రుణమాఫీ పూర్తి చేసిందని అన్నారు. గత ప్రభుత్వం గ్రూప్ 1 నిర్వహించ లేకపోయిందని, ప్రతిపక్షాలు అనేక ఆటంకాలు సృష్టించినప్పటికీ విజయవంతంగా పరీక్షలు నిర్వహించామని అన్నారు.

డిసెంబర్ 4న జరిగే ముఖ్యమంత్రి సభకు పెద్ద ఎత్తున రైతులు, యువత మహిళలు పాల్గొని విజయవంతం చేయాలని , స్థానిక ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధులు ముఖ్యమంత్రి సభను విజయవంతం చేసేందుకు కృషి చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యేలు చింతకుంట విజయ రమణారావు, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, కవ్వంపల్లి సత్య నారాయణ, కరీంనగర్ జిల్లా కలెక్టర్ పామెలా సత్పతి, సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు, జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్, పెద్దపల్లి అదనపు కలెక్టర్ లు డి.వేణు, జే.అరుణ శ్రీ, అదనపు కలెక్టర్ , రెవెన్యూ డివిజన్ అధికారులు, నీటిపారుదల శాఖ అధికారులు, పౌర సరఫరాల శాఖ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## పోలీస్ కిష్టయ్య కుటుంబానికి ఎమ్మెల్సీ కవిత భరోసా

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, డిసెంబర్ 1:** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమించి ప్రాణాలు వదిలిన కానిస్టేబుల్ కిష్టయ్య కుటుంబానికి అండగా ఉంటామని ఎంఎల్ సి బిఆర్ ఎస్ నాయకురాలు కల్వకుంట్ల కవిత బరోసా ఇచ్చారు, ఆదివారం ఆయన వర్ధంతి సందర్భంగా తీవ్ర భావోద్వేగం తో ఆమె కిష్టయ్య కుటుంబ సభ్యులను ఓదార్చారు, ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ మలిదశ తెలంగాణ ఉద్యమ అమరవీరుడు పోలీసు కిష్టయ్య కుటుంబ సభ్యులకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. ఎమ్మెల్సీ కవిత భరోసా ఇచ్చారు.అన్ని విధాలుగా కుటుంబానికి అండగా ఉంటామని స్పష్టం చేశారు.



## గన్ పార్క్ వద్ద ఘనంగా పోలీస్ కిష్టయ్యకు నివాళులు అర్పించిన నేతలు

**వెలుతురు. హైదరాబాద్ బ్యూరో, డిసెంబర్ 1:** తెలంగాణ మల్లి దశ ఉద్యమంలో శ్రీకాంతాచారి పెట్రోల్ పోసుకొని నిప్పంటిచ్చుకుంటే. తొలి అమరుడు పోలీసు కిష్టయ్య.15వ వర్ధంతి సందర్భంగా ఆయనకు గన్ పార్క్ వద్ద నివాళులు అర్పించిన ఎంపి ఈటల రాజేందర్. ఎంఎల్ సి కోదండరాం తదితరులు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఈటల, కోదండరాంలు మాట్లాడుతూ తెలంగాణ జాతి విముక్తి కోసం తన ప్రాణాలను అర్పించారు. అమరవీరుల యొక్క త్యాగాలను స్మరించడం అంటే వారి ఆశయాలను కొనసాగించడమేన్నారు.వారి ఆశయ సాధనకు ప్రభుత్వాలు కృషి చేయాలన్నారు.ప్రభుత్వాలు అమరవీరుల కుటుంబాలను ఆదుకోవాలని,వారి కుటుంబాలకు ఉద్యోగాలు ఇవ్వాలి. ఇల్లు నిర్మించి ఇవ్వాలి, నెలవారి పెన్షన్ ఇవ్వాలి. త్యాగాల పునాదుల మీదనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు చెప్పిన హామీలు గుర్తుపెట్టుకోవాలన్నారు.

**పోలీసు కిష్టయ్య విగ్రహాన్ని ట్యాంక్ బండ్ మీద ఏర్పాటు చేయాలి.**

జయంతి,వర్ధంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ స్పీకర్ బండ ప్రకాష్. బిత్తిరి సత్తి ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించిన మంత్రి

**- మహాలక్ష్మి రామన్ గౌడ్**

**వెలుతురు. హిమాయత్ నగర్, డిసెంబర్1:**
కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం కావస్తున్నా నేపథ్యంలో ప్రభుత్వం ప్రజలకు అందించిన ఉచిత విద్యుత్ ఇతర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేయాలని హైదరాబాద్ రవాణా మినిస్టర్ పొన్నం ప్రభాకర్ క్యాంపు కార్యాలయంలో జరిగిన సమావేశంలో పాల్గొన్న హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్. హైదరాబాద్ జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు పాల్గొన్నగా మంత్రి ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ప్రతి కాంగ్రెస్ నేత. కార్య కర్తలు అందరూ ప్రజా పాలన లో ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజలకు వివరిస్తూ వారికి అండగా ఉంటామని బరోసా ఇవ్వాలని మంత్రి సూచించినట్లుగా మహాలక్ష్మి రామన్ గౌడ్ తెలిపారు.

## వన భోజనాలతో ఐక్యత, స్నేహభావం పెంపొందుతాయి...

**- జాజుల లింగంగౌడ్**

**హైదరాబాద్ వెలుతురు డిసెంబర్ 01:**
రాష్ట్ర స్థాయి (గోపా) గౌడ ఆఫిషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్తీక వన భోజనాల కార్యక్రమం నెక్లెస్ రోడ్డులోని సంజీవయ్య పార్క్




లో జరిగిన కార్యక్రమంలో గోపా రాష్ట్ర అధ్యక్షుడు బండి సాయన్న,జనగాం ఏసిపి పార్ధసారధి,ఏంపీడీవో వెంకట్, బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు విక్రమ్ గౌడ్ గారితో కలిసి పాల్గొనడం జరిగిందని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా జాజుల మాట్లాడుతూ వన భోజనాలతో ఐక్యత, స్నేహభావం పెంపొంపుతాయని అన్నారు.




## ఈశ్వరి భాయ్ 106 జయంతి వేడుకల్లో పాల్గొన్న మంత్రులు

**వెలుతురు. హైదరాబాద్ బ్యూరో. డిసెంబర్ 1:**
హైదరాబాద్ రవీంద్రభారతిలో ఆదివారం జరిగిన ఈశ్వరి భాయ్ 106 వ జయంతి వేడుకల్లో పాల్గొన్న మంత్రులు పొన్నం ప్రభాకర్ , ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, జూపల్లి కృష్ణారావు ,పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఇతర ముఖ్య నేతలు.







ఈశ్వరి భాయ్ ఫోటో ఎగ్జిబిషన్‌ను ఈ సందర్భంగా మంత్రులు సందర్శించారు. భవిష్యత్ తరాలు ఈశ్వరి భాయ్‌నీ జ్ఞాపకం ఉంచుకునేల కార్యక్రమాలు తీసుకుంటా మని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి గీతా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## అలివేల మంగ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు, జాతరను భక్తులు విజయవంతం చేయాలి

**- ఎమ్మెల్యే పాయల్ శంకర్**

**ఆదిలాబాద్ వెలుతురు డిసెంబర్ 01:**
ఆదిలాబాద్‌లోని తిరుమల నగర్ (బంగారిగూడ) లోని శ్రీ అలివేల మంగ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు, జాతరను భక్తులు విజయవంతం చేయాలని ఎమ్మెల్యే పాయల్ శంకర్ పేర్కొన్నారు. ఆదివారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో బ్రహ్మోత్సవాలు వాల్ పోస్టర్ ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈనెల 20 నుండి 22వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు కొనసాగుతాయని పేర్కొన్నారు. ఎన్నో ఎళ్లుగా భక్తులు భక్తిశ్రద్ధలతో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, వారిని తన తరఫున అభినందించారు. అంతకుముందు ఎమ్మెల్యేను ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.
ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ శ్రీనివాస్ యాదవ్. శ్రీనివాస్. ఆకుల ప్రవీణ్. వెనుగోపల్. తదితులున్నారు.





## ఆరట్టు ఉత్సవం వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే పాయల్ శంకర్



**ఆదిలాబాద్, వెలుతురు డిసెంబర్ 01:** ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ఆదివారం నిర్వహించిన ఆరట్టు ఉత్సవం భక్తిశ్రద్ధలతో కొనసాగింది. ఎమ్మెల్యే పాయల్ శంకర్ వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లకి ఊరేగింపు వేడుకలో పాల్గొన్నారు. మఠాధిపతి శ్రీ యోగానంద సరస్వతి తో పాటు దీక్షాపరులతో కలిసి ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ సందడిగా గడిపారు. అయ్యప్ప స్వామి కృపా కటాక్షాలతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు బీజేపీ నాయకులు లాలా మున్న. ఆకుల ప్రవీణ్. వెనుగోపల్. తదితరులు

## ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలి...

**- జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ పట్నం సునీత మహేందర్ రెడ్డి**

**కూకట్‌పల్లి, డిసెంబర్ 1 వెలుతురు:**
ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరు శ్రద్ధ చూపాలని రంగారెడ్డి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ కాంగ్రెస్ నాయకురాలు పట్నం సునీత మహేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీలోని టెంపుల్ బస్ స్టాప్ లో తెలంగాణ గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి ముఖ్యఅతిథిగా ఆమె హాజరయ్యారు.

ఈ సందర్భంగా పట్నం సునీత మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత తరుణంలో ఎవరికి వారు తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాల్సిన అవసరం ఉందన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఎప్పటికప్పుడు రోగాల నిర్ధారణకు పరీక్షలు చేయించుకోవాలని తద్వారా రోగాల నివారణకు చర్యలు గైకొన వచ్చున్నారు. ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి ప్రజలకు సేవలు అందించిన తెలంగాణ గౌడ సంఘం ప్రతినిధులు రాజేష్ గౌడ్ ను అభినందించారు.

ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ ఆఫ్ దోమలగూడ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరానికి సహకార అందించారు. ఉచిత వైద్య శిబిరంలో డాక్టర్ మణిశంకర్ (క్రిటికల్ కేర్ కన్సల్టెంట్), డాక్టర్ సౌరబ్ చిల్లూరు (జనరల్ ఫిజీషియన్), డాక్టర్ రాజారెడ్డి (ఇంటర్నల్ మెడిసిన్), డాక్టర్ జాహ్నవి(డైటీషన్), డాక్టర్ శ్రీనివాస్ (మాస్టర్ ఇన్ ఫిజియోథెరపీ-స్పోర్ట్స్ మెడిసిన్), డాక్టర్ అభిజీయాల్(కడియా లిస్ట్) బి, పీ, ఈసీజీ, షుగర్, కంటి, ఒబేసిటీ, గైనకాలజీ, జనరల్ ఫిజీషియన్, ఆర్థో, డైటీషియన్, న్యూరో, స్కిలిటన్, మజిల్, అసెస్మెంట్ తదితర పరీక్షలను ఉచితంగా చేశారు. కార్యక్రమంలో కూకట్ పల్లి కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు సంజీవ రావు,



డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, కూన సత్యం గౌడ్, నజిరుద్దీన్, శ్రీధర్ ఆచారి, గిరి నాయుడు, అక్బర్, మణి గౌడ్, మహిళా కాంగ్రెస్ నాయకురాలు రేష్మ, స్వరూప గౌడ్, గౌడ సంఘం నాయకులు పి కిషోర్ గౌడ్, విజయకుమార్ గౌడ్, ప్రేమ్ కుమార్, గౌడ్, జి వినోద్ కుమార్ గౌడ్, శివరాం గౌడ్, రాజశేఖర్ గౌడ్, ఎస్ వెంకట్ గౌడ్, నితీష్ గౌడ్, మణికంఠ గౌడ్, పి సాగర్ గౌడ్, భీమా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## జహీరాబాద్ లో ఘనంగా ప్రజా పాలన - ప్రజా విజయోత్సవాలు

**"పునరుత్పాదక ఇంధన వనరులు" అనే అంశంపై వ్యాస రచన పోటీలు...**

**విద్యార్థులు కష్టపడి చదువుకొని భవిషత్తులో మంచి ఉద్యోగాల్లో స్థిరపడి సమాజ సేవ చేయాలి..**

**మండల విద్యాశాఖాధికారి ఎస్. బస్వరాజ్...**

**జహీరాబాద్ వెలుతురు డిసెంబర్ 01:**
ప్రజా పాలన సందర్భంగా రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాల మేరకు సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండల విద్యాధికారి బస్వారాజ్ అధ్వర్యంలో జడ్పీహెచ్ఎస్ శాంతినగర్ నందు 6 నుండి 10వ తరగతి విద్యార్థులకు "పునరుత్పాదక ఇంధన వనరులు" అనే



అంశంపై విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమములో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. శివరాజు, మండల విద్యాధికారి బస్వారాజ్ ప్రతేక అతిధులుగా బాల గోపాల్, జి. హెచ్. ఎం. శేఖపూర్, ఎస్. అశోక కుమార్ రెడ్డి, రిటైర్డ్ మండల విద్యాధికారి రేగోడ్, పాఠశాల ఉపాధ్యాయులు జి. చంద్ర శేఖర్, బి. బీరయ్య, అబ్దుల్ నసీం, ఎండీ. ఇర్ఫాన్ అహ్మద్, కరణ్ లు పాల్గొన్నారు.
వ్యాస రచన పోటీలో భాగంగా ఆంగ్ల మాద్యమంలో ప్రథమ బహూమతిని 10వ తరరగతికు చెందిన కుమారి బి. శిరీషా, ద్వితీయ బహుమతిని 10వ తరరగతికు చెందిన మహలక్ష్మి, తృతీయ బహుమతిని 9వ తరగతికు చెందిన వెంకటేష్ గెలుచుకొన్నారు. అదేవిదంగా ఉర్దూ మాద్యమంలో ప్రథమ బహూమతిని 10వ తరరగతికు చెందిన అఫ్షా అంజూమ్, ద్వితీయ బహుమతిని 10వ తరరగతికు చెందిన నుస్రత్ బేగం, తృతీయ బహుమతిని 10వ తరగతికు ఎండీ. ఫురా?న్ గెలుచుకొన్నారు. అనంతరం మండల విద్యాధికారి బస్వారాజ్ మాట్లాడుతూ కష్టపడి చదువుకొని భవిషత్తులో మంచి ఉద్యోగాల్లో స్థిరపడి సమాజ సేవ చేయాలనీ విద్యార్థులకు ఉద్బోధించారు. ఈ కార్యక్రమములో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.శివరాజు,



మండల విద్యాధికారి బస్వారాజ్ ప్రతేక అతిధులుగా బాల గోపాల్, జి. హెచ్. ఎం. శేఖపూర్, ఎస్. అశోక కుమార్ రెడ్డి, రిటైర్డ్ మండల విద్యాధికారి, రేగోడ్, పాఠశాల ఉపాధ్యాయులు, జి. చంద్ర శేఖర్, బి. బీరయ్య, అబ్దుల్ నసీం, ఎండీ. ఇర్ఫాన్ అహ్మద్, కరణ్ లు పాల్గొన్నారు.




## బాల మల్లేష్‌కు ఘనంగా నివాళులర్పించిన సిపిఐ నేతలు

**వెలుతురు, రంగారెడ్డి జిల్లా, డిసెంబర్ 1:**
హైదరాబాద్ మగ్దూంభవన్ సిపిఐ రాష్ట్ర పార్టీ కార్యాలయంలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి అమరజీవి బాల మల్లేష్ భౌతికకాయానికి ఆదివారం నాడు సిపిఐ నాయకులు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి. ఎంఎల్ ఏ కునంనేని సాంబశివ రావు. రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి ,ఏఐటియుసి రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు, సిపిఐ పార్టీ మాజీ కౌన్సిలర్ అజ్మీరా హరి సింగ్ నాయక్, సైదులు ముదిరాజ్, నిరంజన్, తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేటర్‌ను కలిసిన నార్త్ బాలాజీహిల్స్ నూతన సంక్షేమ సంఘం సభ్యులు

**మేడిపల్లి, వెలుతురు:**
బోడుప్పల్ నగరపాలక సంస్థ 21డివిజన్ పరిధిలోని నార్త్ బాలాజీహిల్స్ కాలనిలో ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన నూతన అసోసియేషన్ సభ్యులు స్థానిక



కార్పొరేటర్ భూక్య సుమన్ ని మర్యాదపూర్వకంగా కలిశారు.. ఈ మేరకు కాలనీ అభివృద్ధికి సహకరించాలని కోరినట్టు వారు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన కూడా సానుకూలంగా స్పందించినట్టు తెలిపారు.. అనంతరం నూతన సంక్షేమ సంఘం సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో నూతన కమిటీ సభ్యులు ముఖ్య సలహాదారులు సునీల్ రెడ్డి, ప్రెసిడెంట్ అస్లాం, జనరల్ సెక్రెటరీ శ్రీకాంత్, కోశాధికారి మురళి, ఉపాధ్యక్షులుగా రవి యాదవ్, ప్రశాంత్, కమిటీ సభ్యులు తిరుపతి రెడ్డి, అనిల్, కరుణాకర్, అరవింద్, భరత్, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ వెంటనే అమలు చేయాలి

### ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కాడిగల్ల ప్రవీణ్ కుమార్ మాదిగ


**శంకర్‌పల్లి, వెలుతురు డిసెంబర్ 01:** ఆదివారం శంకర్ పల్లి మండల ఎమ్మార్పీఎస్ కార్యవర్గం సమావేశం మండల అధ్యక్షులు బండ్లగూడెం శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్థానిక అతిథి గృహం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య



అతిథులుగా రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కాడిగల్ల ప్రవీణ్ కుమార్ మాదిగ హాజరైన ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి మాదిగలను మోసం చేసింది అన్ని అన్నారు. త్వరలో నూతన గ్రామ కమిటీల నిర్మాణం చెసి ప్రభుత్వంపై ఉద్యమం తప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ ఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు నాని భాను ప్రసాద్ మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు మండల ప్రధాన కార్యదర్శి అందూరి ప్రశాంత్ మాదిగ, కోశాధికారి నర్సింలు మాదిగ, ప్రచార కార్యదర్శి ప్రశాంత్ మాదిగ, పరుశు రాం, హరిష్, ప్రవీణ్, ప్రభాకర్, సినియర్ నాయకులు లక్ష్మయ్య, శంకర్, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భక్త మార్కండేశ్వర మందిరంలో ఘనంగా కార్తీకదీపోత్సవం

**జహీరాబాద్ వెలుతురు డిసెంబర్ 01:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని పట్టణపద్మశాలి సంఘం ఆధ్వ ర్యంలో ఆదివారం నాడు సాయంత్రం 6 గంటలకు స్థానిక భక్త మార్కండేశ్వర మందిరంలో కార్తీక దీపోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం



జరిగింది. ఇట్టి కార్యక్రమం పద్మశాలి సంఘం అధ్యక్షులు గడ్డం జనార్ధన్ ఆధ్వ ర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు జి జనార్దన్ మాట్లాడుతూ కార్తీక మాస దిపోత్సవం కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని మార్కండేయ మందిరంలో దీపాలు వెలిగించి తమ మనసులోని కోరికలను కోరుకున్నారని, దేవుడి ఆశీస్సులతో లోకకల్యాణం జరిగి సమస్త ప్రజానీకం ఆయుష్ను ఆరోగ్యాలతో ఉండాలని కాంక్షించారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం కార్యదర్శి కర్దాస్ మనోహర్, ట్రెజరర్ గడ్డం నాందేవ్, గూడ జగన్, జిల్లా పద్మశాలి మహిళసంఘం ఉపాధ్యక్షులు పండాల సుప్రియ, కొండ వసంత , ప్రధాన కార్యదర్శి శ్యామల, మహిళలు కర్దాస్ రేణుక, కరదాస్ గీత, నీలి సంధ్య , లతిక, గొంటెల లత, గూడ విజయలక్ష్మి, చుంచు సోనీ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## డిసెంబర్ 10 వ తేదీన నిర్వహించే మాదిగల ఆత్మీయ సమ్మేళన సభను విజయవంతం చేయాలి

### సుప్రీంకోర్టు నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలి

### మాదిగల న్యాయ బద్ధమైన డిమాండ్ లను నెరవేర్చాలి

### ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మాదిగ జేఏసీ నాయకులు బోసుపల్లి ప్రతాప్

**తుర్కయంజాల్ :వెలుతురు డిసెంబర్ 1**
డిసెంబర్ 10 వ తేదీన ఇబ్రహీంపట్నంలో నిర్వహించే మాదిగల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మాదిగ జేఏసీ చేసిన నాయకులు బోసుపల్లి ప్రతాప్ అన్నారు. ఆదివారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని ఇంజాపూర్ అభ్యుదయ సంఘం లో నియోజకవర్గ మాదిగ జేఏసీ నాయకులు కొంద్రు పురుషోత్తం ఆధ్వర్యంలో మాదిగ నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా విచ్చేసిన ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మాదిగ జేఏసీ చేసిన నాయకులు బోసుపల్లి ప్రతాప్, జిల్లా ఎమ్మార్పీఎస్ మాజీ అధ్యక్షులు రావుగాళ్ళ బాబు లు మాట్లాడుతూ మాదిగల న్యాయ బద్ధమైన డిమాండ్ లను రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చాలని, డిసెంబర్ 10 వ తేదీన ఇబ్రహీంపట్నంలో నిర్వహించే మాదిగల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. గత 30 సంవత్సరాలుగా పోరాడుతున్న ఉద్యమం తుదిదశకు చేరుకున్న సందర్భంగా మాల సామాజిక వర్గ నేతలు అడ్డుకోవాలని చూస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టు తీర్పు వెలువడిన రోజే అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యోగ నోటిఫికేషన్ లు, ఏబిసిడి వర్గీకరణ అయిన తర్వాతనే ఇస్తాము అని చెప్పి మాట తప్పారన్నారు. టీచర్ల ఉద్యోగాలు గ్రూప్ ఫోర్ ఉద్యోగాలు వచ్చాయని, అన్నిట్లలో మాదిగలు చాలా నష్టపోయారని తెలిపారు. 2000 నుండి 2004వ సంవత్సరం వరకు నాలుగు సంవత్సరాలు రిజర్వేషన్లు అమలైన సందర్భంగా 20000 ఉద్యోగాలు సాధించిన మాదిగలు ఏది ఏమైనా ఏ బి సి డి వర్గీకరణ సాధించే వరకు మాదిగలు ఉద్యమిస్తారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే దీనిపై నిర్ణయం తీసుకొని ఎబిసిడి చేయాలన్నారు. మాలలు ఎన్ని ప్రలోభాలు పెట్టినా ఏ రాజకీయ పార్టీ కానీ ప్రజా సంఘాలు గాని ఒప్పుకునే పరిస్థితి లేదన్నారు.

ఈ కార్యక్రమంలో మాదిగ నాయకులు మల్లెల ఉపేందర్, బచ్చిగల రమేష్, మల్లెల బాలరాజ్, గుండ్ల అర్జున్, మల్లెల బాలకిషన్, మల్లెల రఘు, శివరాల రమేష్, కంది కంటి అశోక్, మల్లెల యాదయ్య, మేతరి కుమార్ మల్లెల జగదీష్, వదిగల బాబు, పంది సతీష్, కొంగరి రవి తదితరులు పాల్గొన్నారు.



## ఆటపాటతో బాల మల్లేష్ అంతిమయాత్ర

- కళాకారుల పాటలతో కన్నీటి సంద్రమైన యాత్ర
- ప్రజా నాట్య మండలి ఆధ్వర్యంలో ఘన నివాళి అర్పించిన కళాకారులు
- పాల్గొన్న రాష్ట్ర ప్రజా నాట్య మండలి అధ్యక్షుడు శ్రీనివాస్

(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, డిసెంబర్ 1:**
సిపిఐ పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి బాల మల్లేష్ అకాల మృతిని స్మరిస్తూ ఆదివారం నాడు తెలంగాణ ప్రజానాట్య మండలిరాష్ట్ర అధ్యక్షుడు కురిమిద్దె శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కళాకారుల ఆటపాటలు అందరినీ కంటతడి పెట్టించాయి. బాల మల్లేష్ తన నిరంతర పోరాటం ప్రజల కోసం. పేద. బడుగు బలహీనవర్గాల వారి సమస్యల పై పోరాడిన నాయకుడు బాల మల్లేష్ అంటూ కళాకారులు పాటలను ఆలపిస్తూ ఆయన అంతిమ యాత్ర లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజా నాట్య మండలి అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ నగరం లో ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వం అందించే సంక్షేమం అందే వరకు పోరాటం చేసిన ఘనత బాల మల్లేష్ దక్కిందన్నారు. పేదలకు అండగా నిలిచిన ,



పేదలకు కుడు గూడు అందేందుకు బాల మల్లేష్ కృషి చేశారని శ్రీనివాస్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. బాల మల్లేష్ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ ఆయన మృతి తో పార్టీ. పేద ప్రజలకు తీరని లోటు అన్నారు.




## కోహిర్‌లో ఘనంగా ప్రజాపాలనా - ప్రజా విజయోత్సవాలు...

### "పునరుత్పాదాక వనరులు" అనే అంశంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

### విద్యార్థులను అభినందించిన కోహిర్ మండల విద్యాధికారి జాకీర్ హుస్సేన్...



**జహీరాబాద్ వెలుతురు డిసెంబర్ 02:**
ప్రజా పాలన సందర్బంగా రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాల మేరకు సంగారెడ్డి జిల్లా కోహిర్ మండల విద్యాధికారి జాకీర్ హుస్సేన్ ఆధ్వర్యంలో ప్రజాపాలనా - ప్రజా విజయోత్సవాలు కార్యక్రమం స్థానిక బాలికల పాఠశాల కోహిర్ లో నిర్వహించారు. ఈ విజయోత్సవ కార్యక్రమంలో మొదటిరోజు "పునరుత్పాదాక వనరులు" అనే అంశంపై వ్యాసరచన పోటీ నిర్వహించారు. ఈ పోటీలో దిగ్వాల్, కవేలి, కోహిర్ ప్రభుత్వ మరియు టెర్మిస్ పాఠశాల బాలబాలికలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కోహిర్ మండల విద్యాధికారి జాకీర్ హుస్సేన్, ఉపాధ్యాయులు హసీబ్ ఉద్దీన్ వికార్, ఇలియాస్, హామీదోద్దీన్ సయిద్, హాజ్రా బేగం, డిలీషాద్ బేగం, జర్నప్ప, భానుశ్రీ, డాక్టర్ వసంత రాజు పాల్గొన్నారు. ఈ సందర్బంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలలలో తెలుగు మీడియం కోహిర్, ప్రభుత్వ పాఠశాల విద్యార్థి నరేష్ ప్రథమ స్థానంలో, ఊర్దు మీడియం నుండి కవేలి పాఠశాలకు చెందిన మస్రత్ బేగం ప్రథమ స్థానంలో, ద్వితీయ స్థానంలో షాయిస్తా బేగం నిలిచారు. ఇంగ్లీష్ మీడియం నుండి టెర్మిస్ కోహిర్ బాలికలు పి. మహేశ్వరి ప్రథమ స్థానంలో, పి. దివ్యకృప ద్వితీయ స్థానంలో, రంషా తబస్సుమ్ తృతీయ స్థానంలో నిలిచారు. వ్యాసరచనలో పాల్గొన్న విద్యార్థు లను కోహిర్ మండల విద్యాధికారి జాకీర్ హుస్సేన్ అభినందించి, ప్రభుత్వం పాఠశాలలకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నదని విద్యార్థులు బాగా చదివి మంచి స్థాయిలో నిలిచి రాష్ట్రానికి, దేశానికి సేవ చేయాలని తెలిపి, గెలుపొందిన వారికి బహుమతులు అందచేసారు.



## షేరీగూడ సాంఘిక సంక్షేమ గురుకులాన్ని సందర్శించిన బిఆర్ ఎస్ పార్టీ ఫైవ్ మన్ కమిటీ

**వెలుతురు, రంగారెడ్డి జిల్లా, డిసెంబర్ 1:**
తమ పై ఎన్ని కేసులు పెట్టినా భయపడేది లేదు తాము గురుకుల బాట కార్యక్రమాన్ని కొనసాగిస్తామని బీఆర్ ఎస్ నేత ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ స్పష్టం చేశారు. ఆదివారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన గురుకుల బాటలో భాగంగా రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని షేర్‌గూడ సాంఘిక సంక్షేమ గురుకులాన్ని బిఆర్ ఎస్ పార్టీ ఫైవ్ మెన్ కమిటీ సందర్శించింది. ఈ సందర్భంగా విద్యార్థులతో వారు మాట్లాడారు. గురుకులంలో విద్యార్థులకు ఏ విధమైన సౌకర్యాలు ఉన్నాయి. ఎలాంటి ఇబ్బందులు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ ఫైవ్ మన్ కమిటీ చైర్మన్ డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ తాము తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని హాస్టల్స్ లో పర్యటించి విద్యార్థులతో మాట్లాడి వారికి గల సమస్యలను అడిగి తెలుసుకుని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని అలాగే ప్రభుత్వం స్పందించక పోతే పోరాటాలకు సిద్ధంగా ఉన్నామన్నారు, ఈ కార్యక్రమంలో ఫైవ్ మన్ కమిటీ సభ్యులు వాసుదేవారెడ్డి, ఎర్రోళ్ల శ్రీనివాస్, ఆంజనేయ గౌడ్, గెల్లు శ్రీనివాస్ యాదవ్ తదతరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ తీసుకొని 317 జిఓ బాధిత ఉపాధ్యాయులకు న్యాయం చేయాలి

### -TUTF డిమాండ్

శంకర్ పల్లి వెలుతురు డిసెంబర్ 1 ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ తీసుకుని 317 జిఓ ద్వారా స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మ లచ్చిరాం, ప్రధాన కార్యదర్శి పి.రఘునందన్ రెడ్డి లు డిమాండ్ చేశారు. జిఓ 317 ద్వారా స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులకు న్యాయం చేయాలనే ఉద్దేశ్యంతో 8 నెలల క్రితం ఏర్పాటుచేసిన క్యాబినెట్ సబ్ కమిటీ సిఫారసుల మేరకు స్పౌజ్, మెడికల్ గ్రౌండ్, మ్యూచువల్ బదిలీలు మాత్రమే చేయాలని నిర్ణయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన జీవోలు 243, 244, 245ల వల్ల స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులకు ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. గత ప్రభుత్వం ఏ కమిటీ వేయకుండానే పైన పేర్కొన్న అంశాలను అమలు చేసిందన్నారు.




ముఖ్యమంత్రి గారి పట్ల ఉపాధ్యాయ లోకానికి అపార నమ్మకం ఉందని, వారు ప్రత్యేక చొరవ తీసుకొని స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులను సొంత జిల్లాలకు తీసుకురావాలన్నారు. స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులను సొంత జిల్లాలకు తీసుకువచ్చే క్రమంలో ఖాళీలు లేకుంటే డిఈఓ పూల్ లో ఉన్న ఖాళీలను వెలికితీయాలని, అప్పటికిని సరిపోకపోతే స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులను, ఖాళీల లభ్యతను బట్టి దశలవారీగా సొంత జిల్లాలకు తీసుకురావాలన్నారు. జిల్లాల్లో పనిచేస్తున్న స్థానిక, స్థానికేతర ఉపాధ్యా యుల జాబితాను తయారుచేసి స్థానిక ఉపాధ్యాయులకు న్యాయం చేయాలన్నారు. స్పౌజ్ విషయంలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులను కూడా పరిగణనలోకి తీసుకోవాలన్నారు.

## ఎల్.బి.నగర్ రన్నర్స్ వార్షికోత్సవ రన్ హాఫ్ మారథాన్ వాల్ పోస్టర్ ఆవిష్కరణ

### హైదరాబాద్ రన్నర్స్ అధ్యక్షులు రాజేష్ వేచా ఆధ్వర్యంలో డిసెంబర్ 29న ఏస్ బిల్డర్స్ ఈస్ట్ హైదరాబాద్ హాఫ్ మారథాన్ ఎల్.బి.నగర్ రన్నర్స్ వార్షికోత్సవ రన్

**వెలుతురు మేడ్చల్ మల్కాజిగిరి డిసెంబర్ 01:**
యునిసెంట్ స్కూల్,వనస్థలి హిల్స్, నాగోల్ లో ఏస్ బిల్డర్స్ మరియు హైదరాబాద్ రన్నర్స్ అధ్యక్షులు రాజేష్ వేచా ఆధ్వర్యంలో డిసెంబర్ 29న ఎల్.బి.నగర్ రన్నర్స్ వార్షికోత్సవ రన్ ఏస్ బిల్డర్స్ ఈస్ట్ హైదరాబాద్ హాఫ్ మారథాన్ జరిగే హాఫ్ మారథాన్ వాల్ పోస్టర్




ను డా.వరద రాజులు, మురళీకృష్ణ ఆవిష్కరించారు. ఉప్పల్ భగత్ శిల్పారామం పార్క్ లో ఆదివారం నాడు ఈ పోస్టర్ను ఆవిష్కరించారు ఈ సందర్భంగా డా.వరద రాజులు, మురళీకృష్ణలు మాట్లాడుతూ మారథాన్‌లో పరుగెత్తండి, ఆరోగ్యంగా జీవించండి యునిసెంట్ స్కూల్, వనస్థలి హిల్స్, నాగోల్ నుడి 5కే, 10కే, 16కే, 21కే (అన్‌బైమ్డ్ రన్) హాఫ్ మారథాన్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఉప్పల్,నాగోల్, రామంతపూర్ పట్టణ పరిసర ప్రాంతాల యువతి యువకులు ఆన్లైన్ లింక్ ద్వారా పేరు రిజిస్టర్ చేసుకుని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం ఒక పండుగ వాతావరణం లో నిర్వహించడం జరుగుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో ఎల్ బి నగర్ రన్నర్స్ గ్రూప్ మెంటార్స్ వెంకట్ అంకం,గిరి కొలనుపాక,సుందర్ నగేష్ కామపంతుల,తాటికొండ ఆంజనేయులు, మోహన్,చిరంజీవి, సాంబశివ, ప్రశాంత్, శ్రీనివాస గట్టు, ప్రభాత్, విజేగీష,సునీత, ఉదయ్ ఆనంద్ రామన్. జగదీశ్వరి, నరసింహారావు, వినోద, రాజేష్ రెడ్డి, భవాని, నీలిమ, యాదగిరి, నరేష్, తనియా.శ్రీనివాస్ పొన్న, నాంపల్లి అనిల్ కుమార్, డాక్టర్ ప్రసాద్, ఎల్బీనగర్ రన్నర్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్.ఐ.జి కమ్యూనిటీ హాల్‌లో కార్తికోత్సవములో పాల్గొన్న కాట దంపతులు

**భారతీనగర్ వెలుతురు డిసెంబర్ 01:** భారతీనగర్ 111 డివిజన్ పరిధిలోని ఎల్.ఐ.జి కమ్యూనిటీ హాల్‌లో శ్రీ వామన బట్ల "ప్రకాశ శర్మ" పంతులు గారి ఆధ్వర్యంలో నిర్వహించిన "సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం" పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ గారు మరియు వారి సతీమణి సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్. ఈ సందర్భంగా అర్చకులు వేద మంత్రోచ్చారణలతో ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలను అందజేసి వారిని ఘనంగా సన్మానించారు.



# కాం(గ్రెస్‌పై కరీంనగర్ బిజెపి "చార్జిషీట్"

**కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు... అన్ గ్యారంటీ లు ..**

**ప్రజలను మోసం చేశామని విజయోత్సవాలు చేసుకుంటున్నారా..?**

**బిఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ నడుస్తుంది...**

**బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి...**





**కరీంనగర్, డిసెంబర్ 01(వెలుతురు):**
కాం(గెస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన వాగ్దానాలు, హామీలను నెరవేర్చడంలో వైఫల్యం చెందిందని బిజెపి కరీంనగర్ జిల్లా శాఖ ఆదివారం రోజున కాం(గెస్ పై చార్జిషీట్ విడుదల చేసింది . బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగా డి కృష్ణారెడ్డి, పార్టీ (శేణులతో కలిసి చార్జి షీట్ విడుదల చేసి మాట్లాడారు. కాం(గెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం తమకు (దోహం చేసిందన్న ఆగ్రహం ప్రజల్లో తీ(వంగా ఉందన్నారు. ప్రధానంగా కాం(గెస్ అభయ హస్తం మేనిఫెస్టో లోని హామీలు, ఆరు గ్యారంట ల అమలుపై కాం(గెస్ దాటవేత ధోరణి అవలంబిస్తుందన్నారు. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఆరు గ్యారంటీల అమలు చేస్తామని చెప్పిన కాం(గెస్ మాట తప్పిందని, నేడు ఆరు గ్యారంటీలు అన్ గ్యారెంటీగా మారాయన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ పథకాల కోసం గత 11 నెల క్రితం రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన పేరిట స్వీకరించిన దరఖాస్తులు ఏమయ్యాయని ఆయన సందర్భంగా ప్రశ్నించారు. ముఖ్యంగా మహిళలను మహాలక్ష్మి పథకంతో, రైతు భరోసాతో రైతులను, ఇందిరమ్మ ఇండ్ల పథకంతో నిరుపేదలను, యువ వికాసంతో విద్యార్థిని విద్యార్థులను, చేయుత పథకంతో పెన్షన్ దారులను , ఇలా చెప్పుకుంటూ పోతే అనేకం ఉన్నాయని , కాం(గెస్ అన్ని వర్గాల ప్రజానీకాన్ని దారుణంగా మోసం చేసిందన్నారు. కాం(గెస్ అంటేనే నయ వంచన, మోసం అనే భావన ఏర్పడింద న్నారు. ప్రజలు కాం(గెస్ ప్రభుత్వం తీరుపై వ్యతిరేకతతో ఉంటే విజయోత్సవ సభలు నిర్వహించుకోవడం సిగ్గుచేటన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ బాటలోనే కాం(గెస్ ప్రభుత్వం నడుస్తుందన్నారు. కాం(గెస్ ప్రభుత్వ వైఫల్యాలను , మోసాలను ప్రజాక్షేత్రంలో ఎండగడతామన్నారు. చార్జిషీట్ విడుదలకు ముందు జిల్లా సభ్యత్వ నమోదుపై రివ్యూ సమావేశం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షులు బాస సత్యనారాయణ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మాడ వెంకట్ రెడ్డి, పార్లమెంటు కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు , ఉపాధ్యక్షులు గుర్రాల వెంకటరెడ్డి, రంగు భాస్కరాచారి, ఎర్రబెల్లి సంపత్ రావు, కళ్లెం వాసుదేవ రెడ్డి, కన్నబోయిన ఓదెలు జిల్లా అధికార ప్రతి బొంతల కళ్యాణ్ చంద్ర , ఎడమ సత్యనారాయణ రెడ్డి , అలివేలు సమ్మిరెడ్డి, దండు కొమురయ్య, పుప్పాల రఘు, కరివేద మహిపాల్ రెడ్డి, దుబాల శ్రీనివాస్, గౌతమ్ రెడ్డి, వివిధ మండలాల అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు నిత్యవసర సరుకుల పంపిణి

**రెండు రోజుల ముందే దివ్యాంగుల పండుగ**

**చౌటుప్పల్ మండలం వెలుతురు డిసెంబర్ 01:**
చౌటుప్పల్ మండల పరిధిలోని జయశ్రీ ఫంక్షన్ హాల్‌లో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని వి టూ హెల్ప్ యు స్వచ్చంద సంస్థ సహకారంతో కీ.శే ఎస్పీ చౌదరి జ్ఞాపకార్థంగా వారి భార్య దివ్య చౌదరి సమకూర్చిన నిత్యవసర సరుకులు సివియర్ డిసబిలిటీ వెల్ఫేర్ సొసైటీ యాదాద్రి జిల్లా కోఆర్డినేషన్లు కదలలేని కండరాల క్షీణత, వెన్నుముక,తీవ్ర వైకల్యం కలిగిన దివ్యాంగులకు వి టూ హెల్ప్ యు ప్రతినిధుల చేతుల మీదుగా 33 మందికి నిత్యావసర సరుకుల పంపిణి చేశారు . సివియర్ డిసబిలిటీ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు బాలకృష్ణ కత్తుల మాట్లాడుతూ రెండు రోజుల ముందే దివ్యాంగుల పండుగ వచ్చింది . ఈ నిత్యవసర సరుకుల సహాయంతో సంతోషం వ్యక్తం చేశారు. ఈ దివ్యాంగుల దినోత్సవం సామాజికంగా, రాజకీయంగా ఆర్థికంగా, దివ్యాంగులు సమానంగా హక్కులు పొందాలని ఈ దినోత్సవ సంబరాలు జరుపుకుంటారని 1998 నుంచి ప్రతి ఏటా జరుపుతున్నారని అన్నారు.వి టూ హెల్ప్ యు ప్రతినిధులు మాట్లాడుతూ మాకు తోచిన సహాయం అందిస్తామని మనోధైర్యాన్ని కోల్పోకుండా ధైర్యంగా జీవించాలని పేర్కొన్నారు. అనంతరం రుచికరమైన భోజనం చేసి బాధితులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వి టూ హెల్ప్‌యు( వాలంటీర్స్



బాలచంద్రారెడ్డి, కర్నాటి నర్సింహ, అభిషేక్, కాసిం, రవీంద్ర, హర్ష, నవ్యహోస్ సొసైటీ అధ్యక్షులు బాలకృష్ణ కత్తుల సొసైటీ కోఆర్డినేటర్ మహేష్ తండ తదితరులు పాల్గొన్నారు.

# 317 జీవో బాధితులందరికీ స్థానికత ఆధారంగా న్యాయం చేయాలి

**TPUS (తపస్) యాదాద్రి భువనగిరి జిల్లా కార్యనిర్వాహ వర్గ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు కానుగంటి హన్మంతరావు డిమాండ్**

**భువనగిరి జిల్లా వెలుతురు డిసెంబర్ 01:**
తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం తపస్ జిల్లా కార్యనిర్వాహక వర్గ సమావేశం జిల్లా అధ్యక్షుడు రేపాక ఉమా గారి అధ్యక్షతన స్థానిక సంఘ కార్యాలయంలో ఈరోజు నిర్వహించి అనేక విషయాలు చర్చించి తీర్మానించనైనదని జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రేపాక ఉమా, కొమిరెల్లి భాస్కర్ రెడ్డి ఒక సంయుక్త ప్రకటనలో తెలియజేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర అధ్యక్షులు శ్రీ కానుగంటి హన్మంత రావు మాట్లాడుతూ 317 జీవో వల్ల స్థానికత కోల్పోయి ఇబ్బం దులకు గురైన ఉపాధ్యాయులకు ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన మంత్రులతో కూడిన కేబినెట్ సబ్ కమిటీ 9 నెలలు చర్చించి చివరకు పాతపాటేపాడి ఉసూరుమనిపించిందని స్థానికత ఆధారంగా 317 జీఓ బాధితులందరికీ న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా అధికారంలోకి వచ్చిన వెంటనే పీఆర్సీని అమలు చేస్తామని హామీ ఇచ్చి గద్దెనెక్కిన కాం(గెస్ ప్రభుత్వం 11 నెలలు గడిచిన ఇప్పటివరకు పి.ఆర్.సి ఊసే లేదని దీనిని నిరసిస్తూ ఈనెల (డిసెంబర్) 17వ తారీఖున ఇందిరాపార్క్ వద్ద తపస్ ఆధ్వర్యంలో జరిగే ధర్నా కార్యక్రమానికి పెద్ద ఎత్తున ఉపాధ్యాయ లోకం హాజరుకావాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా రాష్ట్రంలో, జిల్లాలో ఉపాధ్యాయులను భయ(భ్రాంతు లకు గురి చేస్తున్న మధ్యాహ్న భోజన సంబంధించిన సంఘట నలకు ఉపాధ్యాయులను బాధ్యులను చేస్తూ ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవడాన్ని సమావేశం చర్చించి తీవ్రంగా ఖండిస్తూ మధ్యాహ్న భోజన విధులనుండి ఉపాధ్యాయులకు మినహాయింపు నివ్వాలని, ప్రాథమిక పాఠశాలల్లో గత నెల రోజులుగా విద్యాబోధనకు ఇబ్బందికరంగా పరిణమించిన సమగ్ర కుటుంబ సర్వే ఆన్లైన్ డేటా ఎంట్రీ విధుల నుండికూడా ఉపాధ్యాయులకు మినహాయింపు నివ్వాలని సమావేశం తీర్మానించినది. అదేవిధంగా




ఉపాధ్యాయ ఉద్యోగులకు వైద్య సేవలకు సంబంధించి EHS పథకం అనేది ప్రహసనంగా మారి ఉపాధ్యాయ ఉద్యోగులకు వైద్య సేవలు పొందడం ఆర్థికంగా గుదిబండగా పరిణమించింది అని ఉపాధ్యాయులు ఉద్యోగులు ఆరోగ్య భీమాకు సంబంధించి తమ వాటగా ఒక (1%)శాతం చెల్లించడానికి సిద్ధంగా ఉన్నందున సమగ్ర ఆరోగ్య బీమా పథకాన్ని రూపొందించి ఆరోగ్య కార్డులను జారీ చేసి నగదురహిత వైద్యాన్ని ఉద్యోగ ఉపాధ్యాయు లకు అన్ని కార్పోరేట్ హాస్పిటల్స్ లలో అన్ని వ్యాధులకు అందేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఈ సమావేశం డిమాండ్ చేయడం జరిగింది. అదేవిధంగా గత రెండు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న 4 డి ఏ లను వెంటనే ప్రకటించాలని ఈ కుబేరులో మగ్గుతున్న ఉద్యోగ ఉపాధ్యాయుల యొక్క వివిధ



రకాల బిల్లులను చెల్లించాలని ఉద్యోగ పదవీ విరమణ పొందిన ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఆర్థికపరమైన పెన్షన్ బెనిఫిట్స్, జిపిఎఫ్ ఫైనల్ పేమెంట్స్, పార్ట్ ఫైనల్స్ వెంటనే చెల్లించాలని సమావేశం డిమాండ్ చేయడం జరిగింది. గత రెండు నెలలుగా బంగ్లాదేశ్ లోని హిందువులపై జరుగుతున్న ఆకృత్యాలను, అత్యాచారాలను, ఆరాచకాలను సమావేశం తీవ్రంగా ఖండించి బంగ్లాదేశ్ లోని హిందువులకు పూర్తిస్థాయి రక్షణ కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం చొరవ చూపాలని డిమాండ్ చేయడం జరిగింది, ఈ సమావేశంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులతో పాటు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవాత్ సురేష్, %రూదీ=రావీ% ప్రాథమిక పాఠశాల విభాగం సభ్యులు సూరం విష్ణువర్ధన్ రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు అలుగుబెల్లి పాపిరెడ్డి, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి తెల్కలపల్లి పెంటయ్య, రాష్ట్ర క్రీడా కో కన్వీనర్ కొత్తకొండ శ్రీధర్, జిల్లా ఇంచార్జ్ పానుగంటి రవీందర్ రావు, జిల్లా గౌరవ అధ్యక్షులు పల్లా రామకృష్ణ రెడ్డి, జిల్లా కోశాధికారి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, జిల్లా బాధ్యులు, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# గోదావరిఖని ఆర్టీసీ డిపోలో కార్తీకమాస వనభోజనాలు

**గోదావరిఖని, డిసెంబర్ 1(వెలుతురు):**
గోదావరిఖని పార్టీ సి డిపోలో కార్తీకమాస వనభోజనాలు కార్యక్రమాన్ని ఆదివారం ఆర్టీసీ డిపో మేనేజర్ ఎం నాగభూషణం, ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్తీకమాస వనభోజనాలు ఉద్యోగులు, వారి భాగస్వాములతో పాటు వారి కుటుంబ సభ్యులు వన భోజనాలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా పలు రకాల సంస్కృతిక కార్యక్రమాలు, పాటల పోటీలు నిర్వహించి అందులో గెలుపొందిన విజేతలకు, డిపో మేనేజర్ నాగభూషణం, బహుమతులు అందజేశారు, ఈ కార్యక్రమంలో అ స్టేట్ మేనేజర్ ట్రాఫిక్ , కె గౌతే కృష్ణ, అసిస్టెంట్ ఇంజనీర్, ఎం సంధ్యారాణి, ఎంప్లాయిస్ వెల్ఫేర్ బోర్డు సభ్యులు, ఎన్ పద్మావతి గౌడ్, జె ఆర్ రెడ్డి, ఆర్టీసీ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# బోధనేతర అంశాల నుండి ఉపాధ్యాయులను మినహాయించాలి

**- తపస్ రాష్ట్ర కార్యదర్శి సంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ దుభాషి భాస్కర్**

**సంగారెడ్డి జిల్లా వెలుతురు డిసెంబర్ 01:**
తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) సంగారెడ్డి జిల్లా కార్యనిర్వాహక వర్గ సమావేశం జిల్లా కార్యాలయం మాధవ సదన్ లో ఆదివారం రోజున జిల్లా అధ్యక్షులు




దత్తాత్రి అధ్యక్షతన జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథి గా హాజరైన జిల్లా ఇంచార్జ్ దుబాషి భాస్కర్ గారు హాజరై మాట్లాడుతూ. రాష్ట్రం లో ఉపాధ్యాయులను బోధనేతర పనులకు వినియోగిస్తూ బాధ్యులను చేస్తూ భయభ్రాంతులకు గురి చేయడం తగదని అన్నారు. సమావేశానికి హాజరైన RSS విభాగ్ సహ కార్యవహ నర్సిములు మాట్లాడుతూ ప్రస్తుత సమాజం లో ఉపాధ్యాయ వృత్తి గొప్పదని తపస్ కార్యకర్త అందరికి ఆదర్శంగా ఉండాలని అన్నారు.రాష్ట్ర సహ కోశాధికారి భాస్కర్ దేశ్ గారు మాట్లాడుతూ డిసెంబర్ నెల 17 న హైదరాబాద్ లో జరిగే ధర్మాగ్రహ దీక్ష లో జిల్లా నుండి ఎక్కువ సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని అన్నారు. సమావేశంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దత్తాత్రి,ఆడివప్ప రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బస్వరాజ్,నర్సింహ రెడ్డి జిల్లా గౌరవ అధ్యక్షులు గోపాల్ జిల్లా కోశాధికారి రమేష్,జిల్లా సంఘటన కార్యదర్శి మల్లికార్జున్,జిల్లా ఉపాధ్యక్షులు వినయ్,విజయకుమార్, చంద్రశేఖర్ వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఘనంగా జె.ఈశ్వరీబాయి 106వ జయంతి వేడుకలు

**పాల్గొన్న సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఉజ్వల్ రెడ్డి...**

**జహీరాబాద్ వెలుతురు డిసెంబర్ 01:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని రవీంద్ర భారతీలో ఆదివారం జె.ఈశ్వరీబాయి106వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇట్టి




కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, పొన్నం.ప్రభాకర్, జూపల్లికృష్ణ రావు, టీపీపీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ డా??జె.గీతారెడ్డి లతో కలిసి తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్‌రెడ్డి, జహీరాబాద్ పార్లమెంట్ సీనియర్ నాయకులు డా??సిద్ధం.ఉజ్వల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు, సాంస్కృతిక సారథి చైర్మన్, జహీరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి బీజేపీ ఆధ్వర్యంలో మోటారు సైకిల్ ర్యాలీ...

**ముఖ్య అతిథిగా హాజరుకానున్న బిజెపి జిల్లా అధ్యక్షులు గోదావరి అంజి రెడ్డి**

**జహీరాబాద్ వెలుతురు డిసెంబర్ 01:**
రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు గోదావరి అంజిరెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీల గారడీ, 6 అబద్ధాలు 66 మోసాలతో, ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టలేక పోయినందున సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం పరిధిలోని న్యాల్కల్ మండల కేంద్రమైన న్యాల్కల్ నుండి సోమవారం నుంచి మోటారు సైకిల్ ర్యాలీని ప్రారంభించడం జరుగుతుందని బిజెపి జహీరాబాద్ అసెంబ్లీ కన్వీనర్ నౌబాద్ జగన్నాథ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షులు



గోదావరి అంజి రెడ్డి పాల్గొంటున్నారని తెలిపారు. నేటి నుంచి నిర్వహించే మోటారు సైకిల్ ర్యాలీలో అసెంబ్లీలోని కార్యకర్తలందరూ తమ ద్విచక్ర వాహనాలను ర్యాలీలో తీసుకోరావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీలోని ముఖ్య నాయకులు, జిల్లా నాయకులు, అసెంబ్లీ నాయకులు, మండల నాయకులు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని వారు కోరారు.



# ట్యాంక్ బండ్‌పై కానిస్టేబుల్ కిష్టన్న విగ్రహం పెట్టాలి

**కామారెడ్డికి కిష్టయ్య పేరు పెట్టాలి**

**ముదిరాజ్ స్కాలర్స్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ జూలు నాగేశ్వర్ ముదిరాజ్**

**హైదరాబాద్ వెలుతురు డిసెంబర్ 01:**
కిష్టన్న వర్ధంతి సందర్భంగా ఓయూలో ఘనంగా నివాళి తెలంగాణ మలిదశ ఉద్యమ అమరుడు, కానిస్టేబుల్ పుట్టకొక్కుల కిష్టన్న విగ్రహం పెట్టాని ముదిరాజ్ స్కాలర్స్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ జూలు నాగేశ్వర్ ముదిరాజ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పోలీస్ కానిస్టేబుల్ కిష్టన్న 15వ వర్ధంతి కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీలో ఘనంగా నివాళ్లర్పిం చారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ స్కాలర్స్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ జూలు నాగేశ్వర్ ముదిరాజ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో తొలి అమరుడు పోలీస్ కానిస్టేబుల్ కిష్టన్న అమరత్వాన్ని గుర్తించాలని కోరారు. పోలీస్ కానిస్టేబుల్ ట్రైనింగ్ లో ప్రతిభ కనబరిచినటువంటి కానిస్టేబుల్ లకు పోలీస్ కానిస్టేబుల్ కిష్టన్న స్మారక్ మెడల్ పథకాన్ని వెంటనే ప్రకటించాలన్నారు. కామారెడ్డి జిల్లా కు పోలీస్ కానిస్టేబుల్ కిష్టన్న కామారెడ్డి జిల్లాను జిల్లాగా పేరును ప్రకటించాలని (గద్వాలకు జోగులాంబ, సిరిసిల్లకు రాజన్న, జయశంకర్ భూపాలపల్లి, వలే కిష్టన్న అమర త్వాన్ని గుర్తించాలి) డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు, ముదిరాజ్ ఉద్యమకారులు డాక్టర్ నిజ్జన రమేష్ ముదిరాజ్, డాక్టర్ గుండ్లపల్లి శ్రీనివాస్ ముదిరాజ్, డాక్టర్ ఆంజనేయులు ముదిరాజ్, అల్లుడు జగన్ ముదిరాజ్, రెడ్డి శ్రీనివాస్ ముదిరాజ్, బోయిని ప్రదీప్ ముదిరాజ్, గొడుగు శ్రీనివాస్ ముదిరాజ్, ఉమేష్ ముదిరాజ్ శివ ముదిరాజ్, శీలం నాగేశ్వరరావు ముదిరాజ్, ఎస్ ఎన్ ఆర్, ఉట్కూరు జగదీష్ ముదిరాజ్, వివిధ విద్యార్థి సంఘాల నాయకులు రీసెర్చ్ స్కాలర్సు విద్యార్థులు బోనాల నాగేష్, తాళ్ల అజయ్, వలిగొండ నరసింహ, సుమంత్, సంతోష్ గౌడ్, జాడి రమేష్, నేత ఉస్మానియా ఎంప్లాయిస్ లీడర్ వెంకట ముదిరాజ్, సంగారెడ్డి సాయిలు ముదిరాజ్, వివిధ జిల్లాల నుంచి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# అమరుడు పోలీస్ కిష్టన్నకు ఘన నివాళి

**పోలీస్ కిష్టన్న వర్ధంతి ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి!**

**ముదిరాజ్ సంఘం పట్టణ అధ్యక్షులు వంగపల్లి అరుణ్ ముదిరాజ్**

**యాదగిరిగుట్ట వెలుతురు డిసెంబర్ 01:**
ఆదివారం రోజున యాదగిరిగుట్ట లో మలిదశ ఉద్యమకారుడు తొలి అమరుడు పోలీసు కిష్టన్న వర్ధంతిని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహిస్తూ డిసెంబర్ 1 ని తెలంగాణ రాష్ట్ర సాధన అమరుల స్మృతి దినంగ ప్రకటించాలని ముదిరాజ్ సంఘం పట్టణ అధ్యక్షుడు వంగపల్లి అరుణ్ కుమార్ ముదిరాజ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

పోలీస్ కిష్టన్న వర్ధంతిని పురస్కరించుకొని ఆదివారం నాడు యాదగిరిగుట్ట లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముదిరాజులు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సాధన దయంగా ఉద్యమం ఎక్కడ కూడా సన్నగిల్లకూడదని తెలంగాణ రాష్ట్రం ఏర్పడే వరకు ఉద్యమకారులు పోరాటం చేయాలని ఉద్దేశంతో తన ప్రాణాలను అర్పించి ఉద్యమాన్ని ఉధృతం చేసిన మహనీయుడు పోలీస్ కిష్టన్న అని వారు అన్నారు.

తెలంగాణ ప్రభుత్వం డిసెంబర్ 1 ని తెలంగాణ అమరుల స్మృతి దినంగా ప్రకటించి పోలీస్ కిష్టన్న వర్ధంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని అదేవిధంగా రాష్ట్ర సచివాలయంలో ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు.అదేవిధంగా పోలీస్ కిష్టన్న జీవిత చరిత్రను ఆయన పోరాట ప్రాణ త్యాగాన్ని పార్టీ అంశాలలో చేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు.

ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం పట్టణ అధ్యక్షులు వంగపల్లి అరుణ్ ముదిరాజ్ ముదిరాజ్ సంఘం మండల నాయకులు ఇండ్ల వెంకటేష్,జిల్లా నాయకులు పల్లెపాటి బాలయ్య ,ఆకవరం కృష్ణ , పల్లెపాటి కృష్ణ, పల్లెపాటి మహేష్,పల్లెపాటి వెంకటేష్,నరసింహ,సాయిని ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ రాష్ట్రం సాధించి అద్భుతంగా అభివృద్ధి చేసింది తొలి సిఎం కేసీఆర్

### తెలంగాణ బిడ్డలు చూడాల్సిన కే.సీ.ఆర్ సినిమా

### రామగుండం ఎమ్మెల్యే, పెద్దపల్లి జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్

**గోదావరిఖని,డిసెంబర్ 01(వెలుతురు):**
కేసీఆర్‌రంటే అంటే ఒక చరిత్ర, తెలంగాణ.. రాష్ట్రం సాధించి అద్భుతంగా అభివృద్ధి చేసింది తొలి సిఎం కేసీఆర్, తెలంగాణ బిడ్డలు చూడాల్సిన కే.సీ.ఆర్ సినిమా అని రామగుండం, మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్, అన్నారు. అదివారం గోదావరిఖని రాజేష్ దియేటర్ లో ,కేశవ చంద్ర రామావత్, - కేసీఆర్ సినిమాను మాజీ ఎమ్మెల్యే



, కార్యకర్తలతో విక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...
అన్ని రాష్ట్రాలకు సీఎం ఉంటే, తెలంగాణకు మాత్రం రాష్ట్రాన్ని తెచ్చిన సీఎం కేసీఆర్ అన్నారు. కేసీఆర్ లాంటి గొప్ప వ్యక్తి పేరుతో, స్ఫూర్తితో వస్తున్న ఈ సినిమా సూపర్ హిట్ కావాలన్నారు. కేసీఆర్, పేరుతో సినిమా తీయడం గొప్ప విషయం అన్నారు. పల్లెలనే కాదు, పట్టణాలను అభివృద్ధి చేసిన ఘనత కేసీఆర్‌దన్నారు.
భౌతికంగా మాత్రమే కాదు, రాష్ట్రాన్ని సామాజికంగా, సాంస్కృతికంగా అభివృద్ధి చేసింది కేసీఆర్‌ని తెలంగాణను దేశానికి దిక్సూచిగా చేసింది కేసీఆర్ అన్నారు.

## స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థిగా బరిలో ఉంటున్నా..

### - ఎమ్మెల్సీ అభ్యర్థి పోగుల నాగయ్య వర్మ

**గోదావరిఖని,డిసెంబర్ 01(వెలుతురు):** కరీంనగర్,నిజామాబాద్, అదిలాబాద్,మెదక్ జిల్లా తాను స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థిగా బరిలో ఉంటున్నానని ఎమ్మెల్సీ అభ్యర్థి పోగాల నాగయ్య వర్మ తెలిపారు. గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన



మాట్లాడుతూ తెలంగాణ లెక్చరర్ ఫోరం రాష్ట్ర కన్వీనర్ గా పనిచేసిన అనుభవం ఉన్న వ్యక్తిగా తనకు ప్రైవేట్ ఉపాధ్యాయుల, అధ్యాపకుల అండదండలు ఉన్నాయని తెలిపారు.
ప్రైవేట్ ఉపాధ్యాయుల సమస్యలపై రోడ్లు ఎక్కడం కాకుండా చట్ట సభల్లో తమ గళం వినిపించి ప్రైవేట్ ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులు, కార్పొరేషన్‌ను సాధించుకోవడానికి ప్రైవేట్ ఉపాధ్యాయులు ఏకతాటిపై నిలిచి తన గెలుపుకు నాంది పలుకాలని నాగయ్య అభ్యర్థించారు. ఈ విలేఖరుల సమావేశంలో టిఎల్ఎఫ్, జిల్లా అధ్యక్షులు సుద్దాల శ్రీనివాస్, టి ఎల్ ఎఫ్, ప్రతినిధులు సందుపట్ల తిరుపతి రెడ్డి,తాజోద్దీన్, ఆవుల రాజేష్ యాదవ్, పావని శ్రీను,కేశవరెడ్డి,పత్తి రాజిరెడ్డి , పాల్గొన్నారు.

## మాలల సింహగర్జన సభకు తరలిన మాల కుల బంధువు

**గోదావరిఖని,డిసెంబర్ 01(వెలుతురు):**
మాలల సింహగర్జన మహాసభ, హైదరాబాద్ జింఖానా గ్రౌండ్స్ లో ఆదివారం జరుగుతున్న 'మాలల సింహగర్జన' మహాసభకు గోదావరిఖని నుండి పార్టీలకతీతంగా మాల సంఘం నాయకులు, కుల బాంధవులు అధిక సంఖ్యలో తరలివెళ్లారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మాల జాతి ఐక్యత కోసం, మాలల హక్కుల సాధన కోసం నిర్వహిస్తున్న 'మాలల సింహగర్జన' మహాసభకు పెద్దపల్లి జిల్లా నుండి 60 ప్రైవేటు బస్సులు, కార్లు తదితర వాహనాలలో సుమారు ఐదు వేల మంది తరలివెళ్తున్నట్లు తెలిపారు. గోదావరిఖని నుండి 18 బస్సులు, కార్లలో




పార్టీలకతీతంగా సుమారు మూడు వేల మంది హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. ముందుగా స్థానిక చౌరస్తాలో పలు బస్సులను జెండా ఊపి ప్రారంభించారు. పెద్దపల్లి జిల్లా బాధ్యులు బద్దం డేనియల్ ఆధ్వర్యంలో తరలివెళ్లిన వారిలో కన్వీనర్ మద్దెల శ్రీనివాస్, మాల సంఘం నాయకులు గుమ్మడి కుమారస్వామి, దేవ వెంకటేశం, గడ్డం నారాయణ, దొంత శ్రీనివాస్, జేవి రాజు, కత్తెరమల్ల రమేష్, బొమ్మక వెంకటేశ్వర్లు, పిట్టల వెంకటి, కొండ కుమార్, సోగాల వెంకటి, కడమండ శ్రీహరి, ఎరుకల నాగరాజు, శ్రీహరి, మాలెం మధు, మల్లెపల్లి నాగేష్, ఎరుకల లక్ష్మణ్ రావు, సంకె అశోక్, గొడిసెల భీమ్ సేన్, దేవి లక్ష్మీనర్సయ్య, నూకల మొండి, దావు రమేష్, నీరటి శ్రీనివాస్, కారం వినయ్, నారమళ్ళ రమేష్, అందుగుల లింగయ్య, గడ్డం శేఖర్, నంది నరేష్, కొడిపెల్లి రాజబాబు తదితరులున్నారు.

## గోదావరిఖని బస్ డిపోలో కార్తీకమాస వనభోజనాలు

**గోదావరిఖని,డిసెంబర్ 01(వెలుతురు):**
తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్, వీ సి సర్జనార్, ఆదేశాల మేరకు కార్తీక మాస వనభోజన కార్యక్రమంలో భాగంగా డిపో మేనేజర్ నాగభూషణం, ఆధ్వర్యంలో ఆదివారం రోజున గోదావరిఖని బస్ డిపోలో వనభోజన కార్యక్రమన్ని నిర్వహించడం జరిగింది. బస్ డిపోలోని ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులతో కలిసి మన



భోజనాలు చేయడం తో పాటు, పలు సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటల పోటీలు నిర్వహించి అందులో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గోదావరిఖని బస్ డిపో మేనేజర్ ఎం నాగభూషణం, కే గీతాకృష్ణ అసిస్టెంట్ మేనేజర్, ఎం సంధ్యారాణి అసిస్టెంట్ ఇంజనీర్, ఎంప్లాయిస్ వెల్ఫేర్ బోర్డ్ సభ్యులు, ఎన్ పద్మావతి గౌడ్, జే ఆర్ రెడ్డి, ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉచిత ఎమ్మెల్సీ గ్రాడ్యుయేషన్

# ఓటర్ నమోదు కార్యక్రమం

**గోదావరిఖని,డిసెంబర్ 01(వెలుతురు):**
తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగబోయే గ్రాడ్యుయేషన్ ఎన్నికల సందర్భంగా అర్హులైన ఓటర్లకు ఉచితంగా ఓటు నమోదు కార్యక్రమం భారత ప్రజాతంత్ర యువజన సమైక్య (డివైఎఫ్ఐ) పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించటం జరుగుతుందని వారు ఒక ప్రకటనలో తెలిపారు.
ఈ సందర్భంగా ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కొంటు సాగర్ మాట్లాడుతూ త్వరలో తెలంగాణలో నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్, మెదక్ పట్టబద్రుల ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకోవాలను కున్న అభ్యర్థులందరికీ కూడా భారత ప్రజాతంత్ర యువజన సమైక్య డివైఎఫ్ఐ పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఉచితంగా ఓటరు నమోదు కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని దీనికి అర్హులైన గ్రాడ్యుయేట్ ఓటరు అభ్యర్థులందరూ కూడా నమోదు చేసుకోవాలని వారు ఈ సందర్భంగా తెలిపారు. ఉమ్మడి నిజామాబాద్ ఆదిలాబాద్ కరీంనగర్ మెదక్ ఉమ్మడి



జిల్లాలలో నవంబర్ 1 2021 కి వరకు డిగ్రీ, ప్రొఫెషనల్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన వారు ఓటర్లుగా వాళ్ల పేరు నమోదు చేసుకోవాలని గతంలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసిన అభ్యర్థులు కూడా ఈసారి మళ్లీ వారి ఓటు ను నమోదు చేసుకోవాల్సి ఉంటుంది కాబట్టి వారు కూడా సంప్రదించవచ్చని ఈ ఓటు హక్కు నమోదు చేసినందుకుగాను ఎటువంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని వారి సందర్భంగా తెలిపారు. ఓటు నమోదు చేసుకోవాలనుకున్న అభ్యర్థులు ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని సంప్రదించవచ్చని తద్వారా అర్హులైన వారు ఓటు హక్కు నమోదు చేసుకొని విద్యారంగ సమస్యల పైన విద్యార్థి సమస్యల పైన నిరుద్యోగ సమస్యల పరిష్కారానికి గళం ఎత్తే ఒక మంచి ఎమ్మెల్సీని ఎన్నుకోవాలని వారి సందర్భంగా విజ్ఞప్తి చేశారు.
ఓటరు నమోదు చేసుకోవలసిన స్థలం: డివైఎఫ్ఐ కార్యాలయం (గోదావరిఖని ప్రధాన చౌరస్తా) గోదావరిఖని పెద్దపెల్లి జిల్లా. ఉమ్మడి నిజామాబాద్ ఆదిలాబాద్ కరీంనగర్ మెదక్ జిల్లాల నుండి ఆన్లైన్ ద్వారా ఓటు నమోదు చేసుకోవాల్సిన వాళ్ళు సంప్రదించవలసిన నెంబర్లు 6300067406, 7022395549, 8074098930 ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి అట్ల శివకుమార్, గుండబోయిన శ్రీనివాస్ యాదవ్ కమిటీ సభ్యులు సూర్య పాల్గొన్నారు.

### ప్రపంచంలోనే భారత రత్న, ప్రపంచ మేధావి

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం అద్భుతం

### మధ్యప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రెటరీ పరికి పండ్ల నరహరి

**గోదావరిఖని,డిసెంబర్ 01(వెలుతురు):**
ప్రపంచంలోనే భారతరత్న ప్రపంచ మేధావి బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం అద్భుతమని మధ్యప్రదేశ్ రాష్ట్రప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ పరికిపండ్ల నరహరి అన్నారు,
ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్, ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో,ఆదివారం గోదావరిఖని పట్టణంలోని మహాత్మ జ్యోతిరావు పూలే, బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, విగ్రహాలకు, పరికిపండ్ల నరహరి ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ కోఆర్డినేటర్ ఎస్ వరుణ్ కుమార్, సంఘం నాయకులతో కలిసి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. అనంతరం, పూలే అంబేద్కర్ జ్ఞానమాల కార్యక్రమాన్ని ప్రారంభించారు.
ఈ సందర్భంగా పరికిపండ్ల నరహరి మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ గురువైన మహాత్మా జ్యోతిరావు పూలే పేరిట బాబాసాహెబ్ అంబేద్కర్ పేరిట జ్ఞానమాల కార్యక్రమాన్ని ప్రారంభించడం గొప్ప విషయమని అన్నారు, పూలే అంబేద్కర్ చేసిన సేవలను ప్రజలకు తెలిపి చైతన్యవంతులను చేయాలన్న సదుద్దేశంతో ఆలిండియా అంబే



ద్కర్ సంఘం చేపట్టిన పూలే అంబేద్కర్ జ్ఞాన మాల కార్యక్రమాన్ని పరికిపండ్ల నరహరి అభినందించారు, చాలా గొప్ప కార్యక్రమాన్ని ప్రతి వారం వారం ఈ కార్యక్రమం చేపట్టడం వల్ల అనగారిన వర్గాలను చేతనవంతం చేసి బాబాసాహెబ్ అంబేద్కర్ మహాత్మ జ్యోతిరావు పూలే చేసిన సేవలను అన్ని వర్గాల ప్రజల్లోకి తీసుకు వెళ్లేందుకు కార్యక్రమం ఉపయోగ పడుతుందన్నారు.
అంబేద్కర్, పూలేని ఆదర్శంగా తీసుకొని అన్ని వర్గాల ప్రజలు ప్రజలను చైతన్యవంతం చేయడమే భారత రాజ్యాంగానికి ఇచ్చిన గొప్ప గౌరవం అన్నారు. భారత రాజ్యాంగం రాసిన బాబా సాహెబ్ అంబేద్కర్ తన గురువైన మహాత్మ జ్యోతిరావు పూలే పేరిట లక్ష పుస్తకాలు ప్రింట్ చేయించేందుకు అన్ని విధాల సహకరిస్తానని మధ్యప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రెటరీ పరికిపండ్ల నరహరి హామీ ఇచ్చారు, అందుకు ఆల్ ఇండియాఅంబేద్కర్ యువజన సంఘం, ఆలయ ఫౌండేషన్ సభ్యులు క్రియాశీలక పాత్ర పోషించాలన్నారు, లక్ష పుస్తకాలు పంపిణీకి కృషి చేస్తున్నట్టు ప్రకటించిన ఐఏఎస్ ఆఫీసర్ నరహరికి ఆల్ ఇండియా అంబేద్కర్ యువ సంఘం కృతజ్ఞతలు తెలిపింది. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు, ఆలిండియా అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్ ల అధ్యక్షతన జరిగిన వివిధ కార్యక్రమాలలో, సింగరేణి ఆర్జీవన్, అడిషనల్ మెడికల్ ఆఫీసర్, కిరణ్ రాజ్ కుమార్, గోదావరిఖని వన్ టౌన్ సిఐ ఇంద్రసేనారెడ్డి, బిజెపి రామగుండం నియోజకవర్గ ఇన్చార్జి, కందుల సంధ్యారాణి, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మామిడిపల్లి బాపయ్య, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు, జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్, ఉపాధ్యక్షులు మైస రాజేష్, కాంపల్లి సతీష్, రాష్ట్ర కార్యదర్శి మంతెన లింగయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఇరుగురాల కృష్ణయ్య, సీనియర్ హైకోర్టు అడ్వకేట్ గొర్రె రమేష్, కార్పొరేటర్ ఐత శివ,, ఆలయ ఫౌండేషన్ సీఈవో, తీట్ల రమేష్ బాబు, డిప్యూటీ సీఈవో, మిట్టపల్లి రాజేంద్రప్రసాద్, సభ్యులు ఆర్నకొండ వెంకటేశ్వర్లు, కన్నం తిరుపతి, మల్కా రామస్వామి, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ నాయకులు, బూడిద మహేందర్, గొర్రె నర్సింగరావు, ఆకునూరు బాలంకుస్, ఇంటి బిల్లి రవీంద్ర కుమార్, ఉప్పులేటి పవన్ కుమార్, కనకం రమణయ్య, కాష్పాక రాజమౌళి, బొట్ల స్వామి, ఎండి నవాబ్, పాల్గొన్నారు.

### అభివృద్ధి పేరిట చిరు వ్యాపారులకు నష్టాన్ని పూరించాలని,

# ఈనెల3న పట్టణ బంద్ విజయవంతం చేయండి

### - మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్

**గోదావరిఖని,డిసెంబర్ 01(వెలుతురు):**
గోదావరిఖని పట్టణంలో అభివృద్ధి పేరిట చిరు వ్యాపారులకు జరుగుతున్న నష్టాన్ని పూరించాలని బి.ఆర్. ఎస్, పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 3న గోదావరిఖని పట్టణ బంద్, ను విజయవంతం చేయాలని రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, పిలుపునిచ్చారు.
గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే, మాట్లాడుతూ రామగుండం కార్పొరేషన్ పరిధిలో కోట్ల రూపాయల నిధులను తీసుకువచ్చి తన హయంలో చేపట్టిన అభివృద్ధి పనులను గాలికొదిలి ప్రస్తుత ఎమ్మెల్యే రోడ్ల వెడల్పు, షాపింగ్ మాల్స్ అంటూ చిరు వ్యాపారులను రోడ్డున పడవేశారని ఆరోపించారు. అభివృద్ధి జరుగడం సంతోషమే కానీ అభివృద్ధిలో నష్టపోతున్న



చిరు వ్యాపారులకు న్యాయం చేయాలని,వారికి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. చిరు వ్యాపారులకు నష్టపరిహారం చెల్లించాలని ఈనెల 3న బిఆర్ఎస్, పార్టీ చేపట్టనున్న బందులో వ్యాపారులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చకుండానే విజయోత్సవ వేడుకలు జరుపుకోవడాన్ని బిఆర్ఎస్,పార్టీ ప్రజల పక్షాన వ్యతిరేకిస్తూ 4వ తేదిన ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు గోదావరిఖని బి ఆర్ ఎస్, పార్టీ కార్యాలయంలో నిరసన దీక్ష చేపట్టనున్నామని వెల్లడించారు. ప్రభుత్వం రైతు బంధు ఇవ్వనందుకు, మహిళలకు 2500 రూపాయలు నెలనెలా ఖాతాలో వేయనందుకు, వృద్దులకు, ఒంటరి మహిళలకు 4 వేల రూపాయల ఫించన్ ఇవ్వకుండా ఉన్నందుకా ఈ విజయోత్సవ వేడుకలు అంటూ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కల్యాణలక్ష్మి తులం బంగారం, విద్యార్థినిలు స్కూటీలు ఇవ్వకుండా ఎగగొట్టినందుకా ఈ విజయోత్సవ సభలు అని మాజీ ఎమ్మెల్యే ఎద్దేవా చేశారు. ఈనెల 4న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్దపల్లి వస్తున్న తరుణంలో ఎమ్మెల్యే ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలపై స్పష్టమైన ప్రకటన చేయించాలని డిమాండ్ చేశారు.
ఈ విలేఖరుల సమావేశంలో అంతర్గం మాజీ జెడ్పీటీసీ ఆముల నారాయణ, కార్పొరేటర్లు కల్వచర్ల కృష్ణవేణీ,గాదం విజయ,బాదే అంజలి, మూల విజయారెడ్డి, నాయకులు గోపు ఐలయ్య యాదవ్,మారుతి, మెతుకుదేవరాజు, సంధ్యారెడ్డి,గుంపుల లక్ష్మి, గుర్రంపద్మగౌడ్, తిమోతి, కిరణ్ జీ పాల్గొన్నారు.

# రక్తదానం చేద్దాం.. ప్రాణదాతలు అవుదాం..

### - ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్

**గోదావరిఖని,డిసెంబర్ 01(వెలుతురు):**
స్వతంత్రం కోసం బ్రిటిష్ వారిపై మొట్టమొదటిగా కదం తొక్కిన హజరత్ టిప్పు సుల్తాన్ 274వ జయంతి దినోత్సవం సందర్భంగా రామగుండం కార్పొరేషన్ ముస్లిం వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో గోదావరిఖని స్థానిక లేబర్ కోర్టు దగ్గర నూరాని అరబిక్ స్కూల్లో ఆదివారం రోజున మెగా రక్త దానం శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముస్లిం వెల్ఫేర్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు షేక్ హాజీ అలీ హాజరయ్యారు, హాజీ అలీ ఈ సందర్భంగా మాట్లాడుతూ... రక్తదానం ప్రాణదానంతో సమానమని, తల్లిదండ్రులు జన్మనిస్తే మీ రక్తదానం పునర్జన్మనిస్తుందని తెలిపారు.



రక్తదానం ప్రమాద బాధితుల ప్రాణాలను నిలబెడుతుందని, రక్తం అందించడమే అసలైన మానవత్వం అని, అన్ని దానాల్లో కెల్లా రక్తదానం గొప్పది అన్నారు. కుల మతాలకు అతీతంగా ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ముస్లిం వెల్ఫేర్ ఆర్గనైజేషన్ సభ్యులకు షేక్ హాజీ అలీ అభినందనలు తెలియజేశారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ట్రస్టు వైద్యులు, పట్టణ ప్రముఖులు, యువకులు, రక్త దాతలు, రక్తదానం శిబిరంలో దాదాపు 150 మందికి పైగా దాతలు రక్తం ఇవ్వడానికి ముందుకు వచ్చారు. ఈ కార్యక్రమంలో ముస్లిం వెల్ఫేర్ ఆర్గనైజేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ మీరు జాకీర్ అలీ, ఉపాధ్యక్షులు సయ్యద్ జానీ యార్డ్స్, జాకీర్ హుస్సేన్, జనరల్ సెక్రెటరీ షేక్ హుస్సేన్ ,బాజీ, జాయింట్ సెక్రెటరీ మోబిన్, హుస్సేన్, కోశాధికారి మోయిన్, చీఫ్ ఆర్గనైజేషన్ సెక్రటరీ మునివర్, సభ్యులు అడ్వకేట్ శానవాస్, రియాజ్ బేగ్, ఖాసీం, షరీఫ్, లేఖత్, మీరు ఫయాజ్ అలీ, తాజ్, టిప్పు, అఫ్జల్, రహమత్, షఫీ ఆటో, సయ్యద్ గౌస్.. భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at **SRI SHANTHI PUBLICCATIONS** H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. **EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609.** Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com